Volume VI - Issue VI
June 2023

UESI

# విద్యార్థి వెలుగు

తెలంగాణ



## యథార్థత

# అన్నివేళలా

తాను నమ్మిన దాని పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధత, దేవునిపై ఆయనకున్న విశ్వాసం కారణంగా అయన ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. తన ఇంటిని, బంధువులను వదిలి పరాయి దేశానికి వెళ్లడానికి సిద్ధమయ్యాడు. పరాయి దేశంలో నివసిస్తున్నప్పటికీ, తన విలువలకు కట్టుబడి ఉంటూ దేవునిపై తనకున్న నమ్మకాన్ని ఎన్నడూ కోల్పోలేదు. తన ఒక్కగానొక్క కుమారుడిని దేవుడు బలివ్వమని కోరినప్పటికీ వెనకాడలేదు. సవాళ్లతో కూడిన పరిస్థితులు ఎదుర్కొన్నప్పుడు కూడా యథార్థతంగా తాను నమ్మినదానికి కట్టుబడి స్థిరంగా ఏలా ఉండాలనేదానికి అయన జీవితం ఒక ఉదాహరణ. అతనే అబ్రాహాము.

ప్రతి ఒక్కరూ కాలంతో పాటు ఈ ప్రపంచంతో సర్దుబాటు చేసుకోవాలని తపిస్తుండగా, మనం మన నమ్మకాలు, మన జీవితం, దేవుని నమ్మే విషయంలో యథార్థంగా ఉండాలని ఎప్పటికీ గుర్తుంచుకోవాలి. ప్రస్తుత ప్రపంచంలో యథార్థంగా జీవించడం సవాలైనప్పటికీ, అది సాధ్యమేనని అబ్రాహాము జీవితం ద్వారా మనం నేర్చుకోవచ్చు.

మొదటిగా, తాను ఎక్కడికి వెళ్ళాలో తెలియనప్పటికీ, అబ్రాహాము తన ఇంటిని విడిచిపెట్టి పరాయి దేశానికి వెళ్ళాడు (ఆది 12:4). దేవుని ప్రణాళిక, నడిపింపు ప్రకారం మనం ఎప్పుడు, ఎక్కడ ఉండాలో తెలియనప్పటికీ, యథార్థంగా విధేయత చూపించడం హాస్యాస్పదమనిపించిపప్పటికీ, దేవుని సంపూర్ణంగా నమ్మవచ్చని తెలియజేస్తుంది.

రెండవదిగా, అబ్రాహాము తన ఏకైక కుమారుడైన ఇస్సాకును బలి ఇవ్వమని దేవుడు కోరినప్పుడు ఏ మాత్రం శంకించకుండా దేవుని ఆజ్ఞకు యథార్థంగా లోబడి బలి ఇవ్వడానికి సిద్ధపడ్డాడు (ఆది 22:3). ఇతరులు మనల్ని ఎగతాళి చేసినా దేవుని ఆజ్ఞకు లోబడడానికి ఏమాత్రం శంకించకూడదని తెలియజేస్తుంది.

మూడవదిగా, తాను లోతును విడిపించడానికి యుద్ధం చేసి గెలిచిన తరువాత ఆ ప్రదేశపు రాజు సంపదను ఇవ్వజూపినా తన కొరకు ఏమి ఆశించకుండా తిరస్కరించాడు (ఆది 14:22-23). ఇది నిజంగా దేవుని పట్ల తనకున్న నిబద్ధతను, యథార్థతను చూపిస్తుంది.

కాబట్టి, అబ్రాహాము లాగానే మనం కూడా దేవుని పట్ల అంచంచల విశ్వాసం, విధేయత చూపిస్తూ, యథార్థంగా ఆయన ఆజ్ఞలను పాటిస్తే ఎటువంటి పరిస్థితులలోనైనా, ఎక్కడైనా యథార్థంగా ఉండగలం. కాబట్టి, సుదీర్ఘమైన, పటిష్ఠమైన సంబంధాన్ని దేవునితో కలిగి ఉంటూ, కష్టమైనప్పటికీ మనం నమ్మినదానికి కట్టుబడి ఉంటే విశ్వాసులంగా, దేవునికి, మన సాక్ష్యానికి, మనకు సంబంధించిన అన్ని విషయాలలో, అన్ని వేళలా యథార్థంగా జీవించగలం.

– కె. జాన్ భూషణం,
మేనేజింగ్ ఎడిటర్

విద్యార్థి వెలుగు UESI తెలంగాణ

Volume VI - Issue VI, June 2023
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక


| | |
|---|---|
| Be True To Yourself | 4 |
| మన విశ్వాస ప్రయాణంలో 'యథార్థత' పాలెంత! | 7 |
| జాకీ పుల్లింగర్ | 11 |
| సత్యానికి మరి కాస్త... దగ్గరగా! | 15 |
| బి ట్రూ టు యువర్ స్టోరీ | 17 |
| యుఇయస్ఐ-టియస్ ప్రెసిడెంట్ కలం నుండి... | 19 |



## EDITORIAL BOARD

Editor and Publisher:

Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:

Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Sec.: Mr.V Rajendra Prasad, Hyderabad

**Members:**

Mrs. P. Ruth Vinay, Rangareddy

Mr. S. Simon, Hyderabad

Mrs. P. Raja Kumari, Hyderabad


## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 8985482388

Note:This account is only for VV & Literature purchases

## JULY THEME - SELF RELIANCE

రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు ప్రతి నెల **10వ తారీఖు లోపల** editorvv2018@gmail.com కు పంపించగలరు.

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. ప్రతి గ్రాడ్యుయేట్, విద్యార్థి, స్టాఫ్ విద్యార్థి వెలుగు మ్యాగజైన్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరుతున్నాం. అలాగే మీ ఇయు, ఇజియఫ్ సభ్యులకు దీన్ని పరిచయం చేస్తారని, ఈ పరిచర్యను ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం.

2. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి. సాయి (79933 97630) ను సంప్రదించగలరు.

3. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)

**విద్యార్థులకు - రూ. 150/-**

**గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-**

హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)

**విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-**

సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)

**ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-**




What is the meaning of true to be yourself?

True to yourself is an idiomatic expression which means behaving according to your beliefs and values or acting in a way that agrees with your beliefs or values.

**Why should you be true to yourself?**

Being true to oneself is a crucial aspect of living a fulfilling life. It is crucial to embrace our uniqueness and conform to the standards of God.

- Our God is truth (Jn 14:6). Our God delights when truth reigns in our inmost being (Ps 51:6).
- Our God tells that blessed is the man in whose spirit there is no deceit (Ps 32:2).
- Our God created us in His own image with a specific purpose (Gen 1:26). Therefore, you should live true to yourself where your inner beings align with your outer beings. God wants you to be honest, even when you are in difficult conditions. It's better to be honest than deceptive. He wants to align your inner and outer beings with His being. And this alignment only happens when you lay aside your foolish pride and humble yourself under His mighty hand.
- God wants to give you the greatest joy when you truly and honestly surrender yourself to Him, for He knows how and when to exalt you in ways that will blow your mind and increase your joy in Him.

Moreover, being true to oneself allows us to live a life of authenticity, free from the burden of trying to be someone else.

## Areas where you should be true to yourself

- In beliefs
- In values
- In actions

One should be true to oneself in beliefs, values and deeds. We believe that our God is a God of truth; His word is true, and we are called by God to proclaim the same to students under the banner of UESI. As an EU/EGF member, we have a set of beliefs or doctrines and core values to follow as they are scriptural.

Now a days, false teachers are increasing in number day by day and they have been distorting the truth. Innocent Christians go astray from their faith and lead their lives down the wrong path because of false teachers and preachers. Victims of wrong teaching are many. They are like sheep with a bad shepherd. Hence, as an EU/EGF member, you have to be firm in what you believe and have knowledge of sound doctrines and refute the wrong doctrines. Today, you are enjoying your spiritual life and are firm in your faith because of our forefathers, who put their lives on the line to bring sound doctrines when truth was being distorted. Therefore, being true to yourself in your beliefs is a channel of blessing for many.

In the present post-modern world, people are least bothered about leading their lives with Christian values and ethics; they do not pay much attention to prayer, personal Bible study, personal purity, financial integrity, concern for perishing souls, mentoring their juniors or social responsibility but want positions in the ministry, name, fame and status in society.

Being an EU or EGF member, you must follow Christian values. Let this world see your good deeds and glorify God. God wants to bring great changes through you in your family, fellowship, workplace, college and society. Commit yourself to leading a life filled with values. By God's grace, our forefathers set some significant core values to follow and they could also lead their lives accordingly. Therefore, their lives have been exemplary for this generation. In the same way, if you are true to yourself in your values and deeds, you will be the best example for the next generation.

## How you should be true to yourself

The Christian walk is not a cakewalk in the contemporary world. When you start living up to your beliefs and standards as a Christian and people around you in society do not like it, you will be subjected to their actions. You would be mocked, warned, blamed, persecuted, put in jail, and murdered. And you have to overcome many temptations. Daniel's story can help us understand how to respond to all these things.



Daniel was a young boy when Judah was taken captive by Babylon. He knew the beliefs of Judah and stood for what he believed even though he was too young and moreover

a slave in Babylon, in all the situations.

Once, when he was offered the king's royal food, he was determined not to defile himself with royal food and got the favour from the officer in-charge of his group. It was a bold step to avoid the royal food, which the king ordered should be given to all the chosen young men. However, Daniel dared to be different and wanted to honour God.

In another case, when Daniel learned that the decree had been passed that anyone who would pray to any god or human being other than the king himself for the next thirty days should be thrown into the lions' den, he went to the upper room of his house where the windows got opened towards Jerusalem. Three times a day, he got down on his knees and prayed to God with thanksgiving just as he had done before.

In these two cases, when Daniel took a stand to live according to his beliefs and values, God was with him and He saved him. Daniel stood for what he believed even when there was a life threat. That's the faith of Daniel. That's what it means to be true to oneself.

- Daniel was persistent in what he believed.
- Daniel was persistent in what he did.
- Daniel was persistent in his prayer.

These three unique qualities made Daniel different from others. If you want to be true to yourself, you should inculcate those qualities in your mind and heart.

## Conclusion

Following Daniel's example, you too can ensure to be true to yourself and your beliefs even in the face of adveristy. God wants you to be true to yourself. He wants to help you like He helped Daniel when you take a stand for Him. So, dare to be Daniel, dare to be different, and be true to yourself.

**- Anil Mathangi**
Assistant professor of English
Vaagdevi Engineering College
Warangal.

\+ + + + + + + +



## శుభాకాంక్షలు

స్టాఫ్ బ్రదర్ రామకృష్ణకు మే 10, 2023న సిస్టర్ సువర్ణతో వివాహం జరిగింది. ప్రస్తుతం వీరు మంచిర్యాలను బేస్ చేసుకుని పరిచర్య చేస్తున్నారు. వీరి కొరకు, వారి పరిచర్య కొరకు ప్రార్థించండి.



# మన విశ్వాస ప్రయాణంలో
# 'యథార్థత' పాలెంత!

**యథార్థవంతుడనై ...**

దేవుని విలువలను ప్రతిబింబించే జీవితాన్ని గడపడం ప్రతి విశ్వాసికి చాలా ముఖ్యమైనది. అందులో ప్రాముఖ్యమైనది యథార్థంగా, న్యాయంగా జీవించడం. ఈ విలువలను కేవలం 'పదాలు' గా మాత్రమే పలకడమే కాదు కానీ మన క్రియలలో స్పష్టంగా కనిపడాలి. కాబట్టి, మన క్రియలు దేవునికి, ఆయన బోధలకు తగ్గటుగా ఉన్నయా లేవా నిబద్ధత గలిగి యథార్థంగా జీవిస్తూన్నామా లేదా అని తెలుసుకోవాలంటే దావీదు లాగా దేవుని అడగాలి.

దావీదు మహారాజు తన కీర్తన 26:1-2 లో ఈ విధంగా అంటున్నాడు...

"యెహోవా, నేను యథార్థవంతుడనై ప్రవర్తించు చున్నాను నాకు తీర్పు తీర్చుము ఏమియు సందేహపడకుండ యెహోవాయందు నేను నమ్మిక యుంచియున్నాను.

యెహోవా, నన్ను పరిశీలించుము, నన్ను పరీక్షిం చుము నా అంతరింద్రియములను నా హృదయమును పరిశోధించుము"

ఇక్కడ దావీదు దేవునితో ఎంత గంభీరమైన యథార్థతను ప్రదర్శిస్తున్నాడో గమనించగలం.

అయితే, నా ప్రభువా, నా రక్షకా, నన్ను క్షమించు, నన్ను కడుగు. దేవా! పాపిని అని నీ రక్షణ పొందిన రోజున పలికిన ఓ విద్యార్థి నీవు క్రితం సంవత్సరమే ఇయు క్యాంపులో రక్షణ పొందినట్టుగా, నిన్న గాక మొన్న ప్రి-క్రిస్మస్‌లో ప్రభువుని తెలుసుకొన్నట్లుగానే ఉంది గాని అప్పుడే రక్షించబడి ఇన్ని సంవత్సరాలు పరిచర్యలో దొర్లిపోయాయని గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ అనుకుంటున్నారా!

అవును ఇది నిజమే! ఓ సోదరా, సోదరీ! అవును పరీక్షలు, పర్సెంటేజులు అంటూ ఓ విద్యార్థి. ఉద్యోగాలు, పెళ్ళి, ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్ అంటూ ఓ గ్రాడ్యుయేట్ ఫ్యామిలీగా ఎలా గడిచిపోయాయో! లేదు లేదు గడిపేసామో!

ఆయనతో, ఆయన ప్రభుత్వం క్రింద యథార్థంగా ఇంతవరకు ఎన్ని అడుగులు ఆయనతో అడుగిడినాయో నిన్ను నీవే ఒక్కసారి అడుగు! దేవుని పరిశీలించమని అడుగు!

**మన సమాధానమేమిటి ...**

సత్యమైన క్రీస్తును సంధించిన దినాన నిత్యత్వంలోకి అడుగులు వేయగలనన్న విశ్వాసం, ఆ మనసాక్షి, యేసు క్రీస్తు నీపై చూపిన ఆ యథార్థ ప్రేమకు యథార్థంగా మనమిచ్చే సమాధానం ఏమిటి?

పడమటికి, తూర్పుకు ఎంత దూరమో అంతగా నీ పాపములను ఎడం చేసిన దేవుడు! ఉచితంగా పరలోకాన్ని నీకిచ్చి తన నీతి వస్త్రమును మనకు తొడిగి, నీనా వ్రేలుకు బంగారు ఉంగరం తొడిగి, పరలోకానికి వారసులుగా, పౌరునిగా నిత్యత్వంలోకి నిన్ను ఎక్కించాలని, పరిశుద్ధునిగా, నిర్దోషిగా, నిష్కలంకముగా నిన్ను తన స్వరక్తమిచ్చి కొన్న విలువైన కుమారునిగా చేసిన సర్వాధికారిని ఒక్కసారి గుర్తుచేసుకుందాం!

విశ్వాసంతో కూడిన ఒక్క మాటతో పరలోకానికి టికెట్టు సంపాదించి ఉండొచ్చు కాని నీ పరలోక బహుమానాల సంగతేంటి?

నీ విశ్వాస ప్రయాణంలో ఆయన చూపిన ప్రమాణాలను పాటిస్తూ ప్రయాణిస్తున్నావో లేదో ఒకసారి వెనక్కి తిరిగి 'ఇమ్మానుయేలు దేవుడు' నీతో ఉన్నాడా లేక నీవు ఇమ్మానుయేలు దేవునితో ఉన్నావో నిన్ను నీవే పరీక్షించుకో యథార్థంగా!

ఉదోగ్యం కోసం విద్యార్థి వెలుగులో వచ్చిన పార్థనాంశం కోసం రాష్ట్రమంతా కన్నీటి ప్రార్థనలు, ఉద్యోగం వచ్చాక సహవాసంలో కంటికి కూడా కనపడని నీవు పరలోకం నుండి ఆయన కన్నులు నిన్ను వీక్షిస్తూనే ఉన్నాయని తెలియదా!

**ఆయన పిలుపుకు తగ్గటుగా ...**

గోధుమ గింజ జోసెఫ్ అభిషేక్ రావు రాష్ట్ర మ్యాప్‌లోని ప్రతి స్థలాన్ని తట్టి మరి విద్యార్థిని క్రీస్తు కొరకు అర్పించి ప్రాణమిచ్చాడు.

ఇప్పుడైతే గూగుల్ మ్యాప్ అరచేతిలో ఉన్నా విద్యార్థి కోసం యథార్థంగా పార్థించే భారమున్న సూడెంట్స్, గ్రాడ్యుయేట్‌లు కనపడడం లేదు. ఆయన పిలుపుకు తగినట్టుగా ఉన్నామో లేదో యథార్థంగా మనల్ని మనం పరిశీలించుకోవాలసిన సమయం ఇది. మనమందరం సొంత పనులలో వారం రోజులు బిజీ బిజీ! చివరకు మనకు మిగిలేది గజీ బిజీ. అటు తరువాత మిగలనిది నీ నా ఏజీ!! కాబట్టి పరిచర్యను అంత ఈజిగా తీసుకోకూడదు. మన ముందు తరం వారు విద్యార్థుల కోసం బిజీ అయ్యారు. పరిచర్య ప్రమాణాల కోసం ప్రేమతో పరితపించారు. ఆ యథార్థ పేమను, సహవాసాన్ని రుచి చూపించారు... 24/7 మైక్రోసాఫ్ట్ (విండోస్) కిటికీలు తెరిచి ఉంటాయి గాని తెరిచిన గృహాలని లేబుల్ వేసుకునే మనం గృహాల తలుపులు ఎంత వరకు తెరిచి ఉంచుతున్నామన్నది మన గేటెడ్ కమ్యూనిటీ సెక్యూరిటీని అడుగవలసిందే! ఈ తరంలో మొబైల్‌లో సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకుంటాం కాని ప్రభుతో మన 'హార్ట్‌వేర్' ను అప్‌డేట్ చేసుకుంటున్నామా అన్నదే ప్రశ్న.

**ప్రభువును ప్రభువుగా నిలబెట్టు ...**

సత్య దేవునితో సరిచేసుకోవడం తక్కువ, రోజురోజుకి అపవాదితో చేరిపోవడం ఎక్కువ!

యుఇయఫ్ఐ నేర్పిన అనేక వేదపాఠాలు క్రైస్తేసుని శిష్యులుగా ఎలా ఉండాలో ప్రభోదించిన మూలపాఠాలను మూలన పెట్టి ఇన్‌స్టాంట్‌గా దొరికే గూగుల్ వాక్యాన్ని వెతుకుతున్నావా!

మన వ్యక్తిగత హీనమైన బలహీనతలకు లొంగి దాని బలాన్ని ప్రభువు ముందు చూపిస్తూ ఆయన సిలువ విలువను పలుచన చేస్తున్నావా? ప్రభువును ప్రభువుగా నిలబెట్టేవాడివేమో ఒక్కసారి యథార్థంగా నీ హృదయ లోతుల్లోకి నిన్ను నీవే తొంగి చూసుకో. నీ పరిశుద్ధత పాలు అంచుకైనా కనపడునా?

**ఈ "యేసు క్రీస్తు" ఎవరనుకున్నావ్?**
**ఇంకా పశువుల పాకలో శిశువనుకున్నావా,**
**నేల మట్టుకు వంగి శిష్యుల పాదాలు కడిగిన**
**సాధుశీలుడనుకొని ఉదాసీనంగా ఉంటున్నావేమో**
**మేలుకో**

**ఆయన విశ్వమంతటిని ఒక్కమాటలో సృజించిన సర్వశక్తిమంతుడు నీ నాసిక రంధ్రంలో ప్రాణం పోసిన జీవప్రధాత, ఈ సృష్టి యావత్తును మొదటి నుండి ఏలుతున్న అతి గంభీరుడు ఏ మాత్రము కునుకక నిదురపోని శ్రద్ధగల దేవుడు.**

పరిమితులున్న మానవుడే క్యూఆర్ కోడ్ అని, ఆధార్ కార్డ్ అని నీ బయోడేటాను బట్ట బయలు చేస్తుంటే నీ పుట్టుకకు కారణమైన సృష్టికర్త కన్నులు తల్లి గర్భమునకు ముందే నీ, నా జీవితాన్ని స్కాన్ చేశాడని మరచిపోయావా.

**యథార్థతతో పునఃసమర్పించుకో ...**

లోకస్థుల వలె అటు ఇటు ప్రత్యేక స్థానం కోసం పరుగు తియ్యక

**విశ్వాసంలో నిలకడగా, ప్రేమలో యదార్థను**
**పంచిపెట్టుటలో నిన్ను నీవే ప్రభువునకు కనపరచుకో.**
**ఓ సోదరా సోదరీ తుదకు**
**పరిశుద్ధాత్మునికి లోబడు**
**అపవాదిని ఎదిరించు**
**ప్రభు పనికై నిలబడు**
**ఈ లోకానికి క్రీస్తు సాక్షిగా అగపడు**
**అంతందాక స్థిరముగా ప్రభుకై నిలబడు.**

ఓ దేవా! ఆ ఉన్నతమైన నీ కోటపై నన్ను నడపించుమని యథార్థంగా నేను నీకై, నీకు కావలసిన నేను మొత్తంగా నీకే, ఇట్లు నమ్మకమైన నా తండ్రికి పునఃసమర్పించుకుంటున్నానని మరొకసారి యథార్థతతో చెప్పు.

– డి అనిల్ కుమార్,
బిహెచ్ఇయల్ జోన్, హైదరాబాద్




## Workshop on PBS & GBS

Conducted by Faculty Development department





WORKSHOP ON PBS & GBS from Feb 10th to 12th Feb 2023

# Creative Evangelism Workshop

Conducted by Evangelism and Testimony department




# State Level Conference - 2023

Conducted by Girls Ministry department





'గ్రో ఇన్ ఆల్ – 3 యోహాను 2' అనే అంశంతో స్టేట్ లెవల్ కాన్ఫరెన్స్ 2023, మే 5 నుండి 7 వ తేదీ వరకు యుఇయస్ఐ – టియస్ స్టడీ సెంటర్, జంగంపేట్‌లో జరిగింది. 'కీ నోట్ అడ్రస్' సిస్టర్ రేచెల్ సుచరిత తీసుకోగా, ఎక్స్‌పోజిషన్స్ సిస్టర్. శాంతకుమారి, డివోషన్స్ సిస్టర్. రత్నాగ్రేస్ తీసుకున్నారు. ప్రాక్టికల్ టాక్స్ 'పీర్ ప్రెజర్' – సిస్టర్ ప్రతిమ జ్ఞానరాజ్, పర్సనల్ కేర్ అండ్ మెటరింగ్' – సిస్టర్ లిల్లీ జోన్స్ తీసుకోవడం జరిగింది. ఫోరమ్ లీడర్స్‌గా సిస్టర్. హెఫ్సీబా, సిస్టర్. సుజానా వ్యవహరించారు. మిషనరీ బయోగ్రఫీ (మూవీ)ని సిస్టర్ రాగి జగదీష్ ప్రదర్శించారు. వర్షిప్ సిస్టర్ బ్యూలా ఆనంద్ రాజ్ తీసుకున్నారు. రిఫ్లెక్షన్. సిస్టర్ ఆల్ఫా ఆనంద్ రాజ్, కోఆర్డినేటర్‌గా సిస్టర్. కుసుమ ఉన్నారు. వివిధ సెషన్స్‌లో కాన్ఫరెన్స్‌కు హాజరైనవారు దేవుని సన్నిధిని అనుభవించి రాబోయే రోజుల్లో దర్శనం కలిగి బాలికల పరిచర్యను ముందుకు కొనసాగించాలని నిర్ణయించుకొన్నట్లు తెలియజేసారు. ప్రార్థించి, సహకరించిన వారందరికీ మాకృతజ్ఞతలు.

సమస్తమును క్రమముగా నడిపించి, అన్ని అవసరాలు తీర్చిన దేవునికి మహిమ కలుగును గాక !

**– రేచెల్ సుచరిత**

జియండి సెక్రటరీ, యుఇయస్ఐ–టియస్



# జాకీ పుల్లింగర్

## చీకటి పట్టణమైన కోలూన్‌కు మిషనరీ

పరిశుద్ధాత్మచే అభిషేకింపబడి తన జీవితమును పూర్తిగా క్రీస్తు సేవకు అంకితము చేసిన క్రైస్తవ వనిత జాకీ పుల్లింగర్. ఆమె హాంకాంగ్‌లోని చీకటి పట్టణముగా పేరుగాంచిన కోలూన్ నందు తన పరిచర్యను ప్రారంభించింది. ఈ నగరము 2వ ప్రపంచ యుద్ధ సమయములో జపాను వారిచే నాశనము చేయబడింది. ఆ తరువాత మరలా పునర్నిర్మించబడి ఆకాశానికంటే భవనాలతో కేవలము ఆరు ఎకరాల స్థలములోనే విస్తరించబడింది. ఎటువంటి చట్టములు లేనిదై నేరస్థులకు, మత్తు మందుల వ్యాపారస్థులకు, జూదగాళ్లకు స్వర్గముగా పిలువబడింది.

యౌవనురాలైన మిషనెరీగా ఆమె ఎంతో ఉత్సాహముతో క్రీస్తును ప్రకటించుటకు పూనుకొనినప్పటికీ అనేక అవహేళనలు, పరిహాసములు ఎదుర్కొంది. కాని పరిశుద్ధాత్మచే బాప్తిస్మమును పొందిన పిమ్మట ఆమె సాక్ష్యము యిచ్చినప్పుడు అనేకమంది ప్రజలు దేవుని విశ్వసించుట మరియు మత్తుమందులకు బానిసలైన అనేకులు దేవునివైపు త్రిప్పబడుట ఆమె అనుభవపూర్వకముగా చూడగలిగింది.

### మిషనరీ పరిచర్యకై సమర్పించుకొనుట

రాయల్ కాలేజ్ ఆఫ్ మ్యూజిక్ నందు విద్యార్థినిగా వుండిన జాకీ తన యౌవన ప్రాయములోనే మిషనరీ సేవ కొరకై దరఖాస్తు చేసింది. కాని అనేక మిషనరీ సంస్థలు ఆమెను అంగీకరింపలేదు. కొన్ని సంస్థలు మాకు సంగీత కళాకారులు అవసరము లేదు అని నిక్కచ్చిగా తెలియజేశాయి. కాని ఆమె ఈ విషయమై దేవుని సన్నిధిలో కనిపెట్టగా 'నాపై విశ్వాసముంచుము. నేను నిన్ను నడిపించెదను' అని ప్రభువు ఆమెకు వాగ్దానమును అనుగ్రహించాడు. ఆంగ్లికన్ సంఘమునకు చెందిన ఒక బోధకుని సలహా మేరకు చైనాకు వెళ్లుటకు ఆమె ఒక టిక్కెట్టును కొని అక్కడి నుండి హాంకాంగ్ దేశమునకు పడవ ద్వారా ప్రయాణించింది. ఆ సమయములో చైనాలో సాంస్కృతిక విప్లవము ఆరంభమయ్యింది. ఆమెకు ఒక మిషన్ స్కూలు నందు టీచరుగా ఉద్యోగము వచ్చింది. ఆమె అక్కడి చర్చినందు ఆదివారపు ఆరాధనలలో హార్మోనియం వాయించేది. పరిచర్య కొనసాగనప్పటికీ, ఆ చీకటి పట్టణములో అవి ఆమెకు ప్రారంభ దినములు.

1966లో ఆమె మొదటిసారిగా యౌవనస్థులకు ఒక క్లబ్ ప్రారంభించింది. రౌడీ మూకలకు చెందిన యువతీ యువకులు సభ్యులుగా చేరారు. వారికి ఉద్యోగములు వెదకుటలో ఆమె సహాయము చేసింది. ఆమె వారిని స్వీకరించిన వార్త తెలియగానే యితర పట్టణముల నుండి కూడా అనేకులు ఆమెను కలిసికొన్నారు. పాశ్చాత్య దేశస్థురాలిగా ఆమె ఏదైనా తమకు చేసిపెట్టగలదని వారు ఆమెపై నమ్మకమును కలిగివుండేవారు. కాని, వారి కోర్కెలన్నిటిని ఆమె తీర్చలేకపోయినప్పటికీ, ఈ విధమైన సహాయము చేయుచూ ఒక అడుగు ముందుకు వేయుట ద్వారా వారికి దేవుని గూర్చి తాను తెలియజేయగలనని ఆశించింది. కాని క్లబ్ కార్యక్రమముల ద్వారా యేసు ప్రభువును వారికి పరిచయము చేయవలెనను ఆమె ప్రయత్నములు విఫలమయ్యాయి. వారు సువార్త విషయములో ఎంతో నిర్లక్ష్యముగా వుండేవారు. అక్కడ అంతకుమునుపు నుండి వున్న మిషనరీలు కూడా అనేక ఆటంకములు కల్పించారు.

ఇద్దరు చైనీయులైన క్రైస్తవులు ఆమెను ఎంతగానో ప్రోత్సహించారు. జాకీ పరిశుద్ధ బాప్తిస్మ అనుభవమును పొందినదై భాషలను మాట్లాడు వరమును కలిగియుండెను. ఆమె తన పరిచర్య ప్రారంభించిన ఆరు వారముల తరువాత పరిశుద్ధాత్మ శక్తి వలన గొప్ప మార్పులు కలుగుట గమనించింది. ఆమె యొక్క ప్రార్థనల ఫలితంగా అనేకమంది యౌవనులైన చైనా దేశస్థులు క్రీస్తును విశ్వసించారు. నూతన విశ్వాసుల కొరకు జాకీ ఒక వారము రోజులపాటు బైబిల్ తరగతులను నిర్వహించింది. సంఘ సభ్యులు వీరి విషయమై ఏ మాత్రమూ ఆసక్తిని చూపించేవారు కాదు.

ఒక వృద్ధురాలైన మిషనెరీ యొక్క సలహా మేరకు జాకీ తానే ప్రత్యేకముగా ఆదివారము ఉదయపు ఆరాధనలను ప్రారంభించింది. ఆ తరువాత కొన్ని దినములకు సాయంకాలపు ఆరాధనలు కూడా నిర్వహించి అన్ని తరగతుల క్రైస్తవులను ఆకర్షించింది. ఆ ప్రార్థనలు ఆమె పరిచర్యకు శక్తినిచ్చే కేంద్రాలుగా తోడ్పడ్డాయి. ఆరాధనకు వారు కూడుకొను గదిని 'ద వెల్' (The Well) అని పిలిచెడివారు. ఆ పట్టణములో వారు నిర్వహించబోయెడి కార్యక్రమములు అన్నిటికీ అక్కడనే ప్రణాళికలు రూపొందించేవారు.

**మత్తు మందుల వ్యాపారస్థుల మధ్య సేవ**

జాకీ అవుట్ రీచ్ కార్యక్రమాలు, ముఖ్యంగా చీకటి పట్టణములో నివసిస్తూ రహస్య జీవనము సాగిస్తున్న వారి మధ్యన జరిగేవి. ఈ రహస్య సమాజములు 17వ శతాబ్దములో మంచూ రాజ్యమును పడద్రోయుటకు ఏర్పడ్డాయి. వారు జూద గృహాలను నడుపుట, మత్తు మందుల వ్యాపారములను చేయుట మొదలగు కార్యకలాపములచే ధనమును ఆర్జించుచూ రౌడీ ముఠాలుగా ఏర్పడ్డారు.

జాకీ మొదటిగా గోకో అను ఒక ముఠా నాయకునితో పరిచయము ఏర్పరచుకొంది. ఒకనాడు వీరి క్లబ్‌పై వేరొక ముఠా దాడి చేసినప్పుడు ఇతడు ఆమెకు రక్షణగా నిలిచాడు. విన్సన్ అను వ్యక్తి మత్తుమందులకు బానిసగా వుండి, క్లబ్ ద్వారము వద్దనే అనేక దినములు పడి ఉండేవాడు. అతడు లోనికి వచ్చుటకు యిష్టపడేవాడు కాదు. కొన్ని వారముల తరువాత క్లబ్ సభ్యులకు జాకీ చేయుచున్న బోధనలను విని ఒక రాత్రి తనకై తానుగా దేవుని వద్దకు వచ్చుటకు యిష్టపడెను. అతడు జాకీతో కలిసి ప్రార్థించినప్పుడు వెంటనే పరిశుద్ధాత్మ వలన బాప్తీస్మము పొందినవాడై అకస్మాత్తుగా భాషలు మాట్లాడసాగాడు. ఒక అరగంటలోనే మార్చబడినవాడై ఓపియం అను మత్తు మందు వలన వచ్చు లక్షణములన్నిటి నుండి విముక్తి పొందాడు. దేవుని శక్తి వలన అతడు ఆ బాధ నుండి విడుదల పొందుటను జాకీ గమనించ గలిగింది.

ముఠా నాయకుడైన గోకో కూడా జాకీకి గల అద్భుతమైన శక్తిని బట్టి ఆశ్చర్యపడ్డాడు. తన సభ్యులలో యిష్టమున్న వారందరు మత్తు పదార్థములను వదలి వెళ్లుటకు, క్రీస్తును వెంబడించుటకు అనుమతినిచ్చాడు. పది



జాకీ పుల్లింగర్ (మధ్యలో, తెల్లటి చొక్కాలో) 1991లో చికిత్స కోసం ఎదురుచూస్తున్న మాదకద్రవ్యాల బానిసలతో మాట్లాడుతుంది.

సంIIరాల తరువాత ఒక దినమున గోకో కూడా మార్చబడినవాడై క్రీస్తును విశ్వసించాడు. జాకీ ఇటువంటి వారి మధ్యనే గాక బీదవారు, మోసగి ంపబడినవారు, వీధులలో జీవించేవారు, వేశ్యలు, మత్తుమందు బానిసల మధ్యన కూడా పరిచర్య చేసింది. ఆమె శారీరకముగా, ఆత్మీయముగా బీదలైన వారి కొరకై కనిపెట్టేది. వారికి తన ప్రేమను పంచి యివ్వడమే గాక, నూతన జీవితమును, నిరీక్షణను ప్రకటించేది. వారిలో మత్తు మందులకు బానిసలైన అనేకులను క్రీస్తు వైపునకు ఆమె త్రిప్పగలిగింది. హాంకాంగ్ మత్తు పదార్థముల వ్యాపారమునకు కేంద్రమై ఆ దినాలలో 40 వేలమంది పైనే మత్తు మందులకు బానిసలుగా ఉండిరి.

## SOS (SOCIETY OF STEPHEN) సంఘ స్థాపన

ఒక దినమున ఆమె 16 ఏండ్ల ఆత్సాయ్ (Ahtsoi) అను బాలుని కలిసింది. అతడు 8 ఏండ్లుగా వీధులలోనే తన జీవితమును గడుపుచున్నాడు. జాకీ అతడు మత్తుమందుల బారి నుండి విడిపించబడుటకై అనేక దినములు పరిచర్య చేసింది. కాని ఆమె ప్రయత్నాలలో విఫలమయ్యింది. ఈ అనుభవము వలన మత్తు మందులకు బానిసలైన వారు తమకై తాము దానిని వదిలివేయుట వలననే శాశ్వతంగా విముక్తి పొందగలరను పాఠమును నేర్చుకుంది. మత్తు మందుల నుండి విడుదల పొందిన వారికి గృహ వాతావరణమును కల్పించుట ఆమె తదుపరి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విధముగా చేయుట వలన వారు తిరిగి తమ పాత విధానముల వలన శోధింపబడకుండా క్రైస్తవ జీవితములో బాగుగా ఎదుగగల రు. మొదటలో ఆమె కొంతమంది బాల బాలికలను తన స్వంత గృహములోనే వుంచుకొనినది. కాని వారిని దినమంతయూ చూచుకొనుట ఎంతో కష్టతరమైన పని కనుక వారి కొరకై ఒక ప్రత్యేక గృహమును నెల కొల్పింది. ఏ బాధ లేకుండా మత్తు మందులచే విడిపించబడుచున్నారన్న వార్త తెలిసి అనేకులు ఆ గృహములో చేరసాగిరి. త్వరలోనే మరియొక గృహమును కూడా ప్రారంభించింది.

అధికారికముగా పనిచేయుటకు సొసైటీ ఆఫ్ స్టీఫెన్ (Society of Stephen) అను ఒక సంఘమును స్థాపించింది. నన్గా పనిచేసిన ఒక వ్యక్తిని పూర్తికాలపు సంరక్షకురాలిగా వుండుటకు, ఆ గృహములను పర్యవేక్షించుటకు నియమించింది. ఆ విధముగా నియమించుట వలన ఆ పట్టణములో యింకా ఎక్కువ పనిచేయుటకు జాకీకి సమయము లభించింది. తానొక్కతే భారమును భరించేకన్నా అనేక దేశాల నుండి సహాయకులుగా వచ్చుచున్న వారిని కూడా కలుపుకొని ఒక పథకమును తయారుచేసింది. ఈ సమయములో 'క్రీస్తు యొక్క శరీరము' అను వాక్యము యొక్క నిజమైన భావమును ఆమె మొదటిసారిగా గ్రహింపగలిగింది. మత్తు పదార్థములకు బానిస లైన వారిని సంరక్షించుట దీర్ఘకాలము జరుగవల సిన కార్యము. ఆమె ఆ యువకులకు 6 నుండి 12 నెలల వరకు సంరక్షణనిస్తూ వారు క్రొత్త జీవిత విధానములోనికి వెళ్లగలుగునట్లు చేసింది. 1970వ సంవత్సరము వచ్చేసరికి ఆ పట్టణములో మత్తు పదార్థముల సమస్య చాలావరకు తగ్గిపోయింది.

ఆ తరువాత జాకీ టుయెన్మెన్ (Tuenmun) అను శరణార్థుల శిబిరములో పరిచర్య చేయుచూ ఎక్కువ కాలము గడిపింది. వారిలో అనేకులు వియత్నాంనుండి వలస వచ్చినవారు. ఆమె డోనాల్డ్ డేల్ (Donald Dale) అను మిషనెరీ డాక్టరునకు సహాయకురాలిగా పనిచేసింది. అతడు ఒక క్లినిక్‌ను శిబిరము వద్దనే నిర్వహించుచూ ఇంగ్లీష్ నేర్చుకొను వారికి మరియు బైబిల్ యిష్టపడువారికి అనుదినము శిక్షణా తరగతుల ను నిర్వహించెడివాడు.

1980వ సంవత్సరానికి మరల మత్తుమందుల ప్రభావము అధికమై ఆమె తిరిగి చీకటి పట్టణమునకు రావలసిన అవసరత ఏర్పడింది. హాంకాంగ్ ప్రభుత్వము ఆమెకు 14 వసతి గృహములు ప్రత్యేకముగా ఏర్పాటు చేసి మత్తు మందులకు బానిసలైన వారిని సంరక్షించవల సినదిగా కోరింది. ఆ గృహములలోనికి వచ్చువారు విశ్వాసులుగా మార్చబడి వెళ్లెడివారు. బీదలకు కూడా ఆమె వసతులు కల్పించేది.

**ముగింపు**

దేవుడు అద్భుతముగా జాకీ యొక్క పరిచర్యలో సహాయము చేసాడు. జాకీ తన కుటుంబము పెరుగుచుండగా ఆదాయము కూడా ఆశ్చర్యరీతిగా పెరుగుటను గమనించింది. తనకు కావలసిన సొమ్ము బహుమతుల రూపములో సమృద్ధిగా లభించేది. 'నీకు ఇంత ధనము ఎక్కడ నుండి వస్తుంది?' అని ఒక వ్యక్తి తరచుగా ఆమెను ప్రశ్నిస్తూ ఉండేవాడు. ఒక దినమున ఆ వ్యక్తి సమక్షములోనే అపరిచితులైన మరియొకరు వచ్చి 100 డాలర్ల కవరును జాకీ చేతికి అందించాడు. ఆమెను ప్రశ్నించే వ్యక్తి దిగ్భ్రాంతి చెందాడు.

జాకీ యొక్క మిషనరీ పరిచర్య ఆ పట్టణములో అనేక దినములు కొనసాగింది. ఆ తరువాత ఆ ప్రదేశము పార్కుగా మార్చబడింది. అక్కడి ప్రజలు తిరిగి తమ గృహములను వేరొక ప్రదేశములో నిర్మించుకొనుటకు ప్రభుత్వము సహాయము చేసింది. 25 సంవత్సరముల సుదీర్ఘ కాలము ఆ పట్టణములో జాకీ పరిచర్య చేసింది. కాని, ఆమె పరిచర్య హద్దులు లేనంతగా విస్తరించింది. ఆమె వద్ద శిక్షణ పొందిన యువకులు హాంకాంగ్ మరి యు మాకావ్ (Macau) ప్రాంతముల వరకు దానిని విస్తరింపజేసారు. మత్తు మందు బానిసల మధ్య ఆమె చేసిన పనిని బ్రిటిష్ రాణి కూడా గుర్తించి సముచితంగా సత్కరించారు.

జాకీ పుల్లింగర్ ఆ పట్టణములో చేసిన పరిచర్య రెండు విధానాల ద్వారా నెరవేర్చబడింది. అవి క్రీస్తు ప్రేమ మరియు క్రీస్తు శక్తి. క్రీస్తు ప్రేమను ఆమె కార్యరూపంలో చూపించింది. దేవుని శక్తి మాత్రమే మనుష్యులను మార్చి, స్వస్థపడునట్లు చేయగలదని అనుభవపూర్వకముగా తెలుసుకుంది. సంఘము తన రక్షకుని కొరకై సాక్ష్యమును లేవనెత్తి, ప్రపంచముపై తనకు గల బాధ్యత నెరవేర్చుటకు ఈ రెండు ముఖ్యమైన సువార్త విధానాలు అతి ప్రాముఖ్యమైనవి. మన దేశంలో కూడా దుర్వ్యసనాలకు లోనైన అనేక యువతీ యువకులు తమ జీవితాలను నాశనం చేసుకొంటున్నారు. వారి మధ్య పరిచర్య చేయుటకు క్రీస్తు ప్రేమను ప్రకటించుటకు మన వంతు కృషి చేద్దాం.

(పై వ్యాసము జెఫరీ హాంక్స్ రచించిన '70 గ్రేట్ క్రిస్టియన్స్ - చేంజింగ్ ద వరల్డ్' అను పుస్తకము మరి యు ఇంటర్నెట్ వనరుల ఆధారంగా సేకరించబడింది.)

**– సిస్టర్. రూత్ వినయ్,**
**హైదరాబాద్**

++++++++



వినయ్ కుమార్ మరియు రూత్ వినయ్ హాంకాంగ్‌లోని జాకీ పుల్లింగర్‌కు చెందిన ఆరాధన కేంద్రంలో జాకీ పుల్లింగర్‌ను కలిశారు.



# సత్యానికి మరి కాస్త... దగ్గరగా!

హనా, డూల్, సెత్, నెత్, డు సోత్, యసాత్, ఇల్ గోప్, యదోల్, అహోప్, యల్ అంటూ అద్దము ముందు నిలబడి బట్టీ పడుతున్న నా స్నేహితుడు సురేష్‌ను చూసి నా తల పట్టుకొన్న. అరే ఇదేంట్రా బాబు మళ్ళీ? అంటూ అడిగేశా కూడా.

ట్రెండ్ నాయనా! ట్రెండ్ అంటూ నా వైపు తిరుగుతూ... భుజాలు ఎగరేస్తూ, చేతులు రెండు ప్యాంటు జేబుల్లో పెట్టుకున్నాడు స్టయిల్‌గా. వాడి హేర్ స్టయిల్ చూసీ అరే సురేష్! మళ్ళీ చేంజ్ చేశావా హేర్ స్టయిల్ అన్నాను. తలచుట్టూ క్లీన్ షేవ్ చేసినట్లుండి నడినెత్తి మీద దట్టంగా గడ్డి మొలచినట్లున్న గూడు లాంటి వాడి తల చూస్తూ.. మరంతే గదా నాయన! అంతా ట్రెండ్! అన్నాడు. వేదాంతం వల్లిస్తున్న వేదాంతిలా.

సరేగాని, మెస్ టైం అయ్యింది. నాకు ఆకలిగా కూడాఉంది. తినడానికి వస్తావా? లేక భోంచేయడం ఓల్ట్ అనీ, పచ్చగడ్డి, ఆకులూ, అల ంములు తింటావా? అన్నాను. ఆ ఒక్కటే మార్చను లేరా నీకోసం, లేక పోతే నువ్వు బాధపడతావ్ అంటూ నవ్వుతూ ముందుకు సాగాడు సురేష్.

******

సరేగాని మామ! నువ్వేంట్రా ఫ్యాషన్లు వస్తు న్నాయి. పోతున్నాయి నువ్వు మారవా? అన్నాడు నాతో. నువ్వే చెప్పావుగా ప్యాషన్లు వస్తుంటాయి, పోతుంటాయి. నా ప్యాషన్ ఏదో అదే ఫాలో అవుతా అన్నాను నవ్వుతూ.

ఎవరైనా ఏమైనా అనుకోని గాని ఎక్కడా, ఎందులోనూ నేటి ప్యాషన్స్‌కు తక్కువగాకుండా, అప్‌డేటెడ్‌గా, అప్‌గ్రేడ్‌గా, చాలా ట్రెండీగా ఉండాలనిపిస్తుంది. ఏమోగాని, ఈ మధ్య ట్రెండీగా ఉండాలనిపించే కోరిక మరీ ఎక్కువయ్యింది. నా వేషం, బాషలో చాలా మార్పు వచ్చింది. తెలుగు, ఇంగ్లీషు, హిందీ సాంగ్స్ కాకుండా కొరియన్ సాంగ్స్ వింటున్న. అవి అర్థం కాకపోయినా, ఆ సాంగ్స్, ఆ స్టెప్స్ నిజంగా అద్భుతంగా ఉంటాయి. కొరియా భాష నేర్చుకోవాలనే ఇంట్రస్ట్ పెరిగింది. దానిలో భాగంగానే అద్దం ముందు నిలబడి అచ్చం వాళ్ళలాగానే లిప్ మూమెంట్ చేస్తూ కొరి యా నంబర్స్ హనా, డూల్, సెత్, నెత్ అంటూ కఠోర సాధన చేస్తుంటే పానకంలో పుడకలా తగుదునమ్మా అంటూ ఊడి పడ్డావ్ నా సాధనను భంగ పర్చావంటూ మహరాజులా యాక్ట్ చేసి మాట్లాడాడు. ఏం మాట్లాడాలో తెలియక వాడిని చూస్తూ మౌనంగా ఉండిపోయా. తిను మామ! నీదగ్గర ఏ జవాబు లేదు నాకు చెప్పడానికి. అందుకే తినడం కూడా ఆపి నా వైపు చూసు- _న్నావ్! అన్నాడు సురేశ్. ఆమాటకు చిన్నగా నవ్వి

తినడంలో నిమగ్నమయ్యాను. అరే మామ, నా మాట విని, కాస్త ఫ్యాషన్‌గా ఉండ్రా! కనీసం నీ ఫ్రెండ్ అంటే నేను, నా లెవల్‌కు తగ్గట్టు కాస్త స్టయిల్ మెయింటెన్ చెయ్యి. నీ పక్కన నడుస్తుంటే నువ్వేమో మంచి స్టూడెంట్‌లా, నేనేమో క్లాసులు ఎగ్గొట్టి, అల్లరి చిల్లరగా తిరిగే వాడిలాగా ఉన్నాను జనాలకి. నా కోసమైనా కాస్త స్టయిల్ మార్చు అన్నాడు సురేశ్.

తింటున్న వాడినల్ల తలెత్తి వాడి వైపు చూస్తూ, జనాలకు నీ స్టయిల్ ఎబ్బెట్టుగా అన్పిస్తుందని నీకు అనిపించినపుడు దాన్ని మానెయ్యక పోయావా? అన్నాను. అంటే? అన్నాడు ఆశ్చర్యంగా, ప్రశ్నర్థకంగా. అంటే మనకు తగని దానిని, మన కల్చర్ కాని దానిని, మనకంత అవసరం లేని దానిని, జనాలకు కూడా ఎబ్బెట్టుగా అనిపించే దానిని మానేస్తే పోలా అన్నాను. ప్యాంట్‌ని కట్ చేసి పైకి మడచి కుట్టి, మోకాళ్ళ దగ్గర చిల్లులు చేసి, ఒక రోజేమో టైట్‌గా ఉండే చొక్కా వేసుకుంటావ్, మరో రోజేమో లూజు లూజుగా ఉండే టీ షర్ట్ వేసుకుంటావ్. కాళ్ళకి తెల్లటి పల్చటి ఆ చెప్పులేంట్రా అన్నాను అసహనంగా చేయి కడుక్కొని వస్తున్న సురేశ్‌ను చూస్తూ.

చేతులు కట్టుకుని అమాయకంగా, విధేయత నటిస్తున్నట్లు ముఖం పెట్టి ట్రెండ్ నాయనా! ట్రెండ్ అన్నాడు మళ్ళీ. ఆ మాటకి మరి కాస్త బాధ కల్గింది నాకు. సురేశ్! మనమిద్దరం చిన్నతనం నుండి కలిసి చదువుకున్నాం, అనుకోకుండా ఒకే చోట, చదువుతున్నాం. దేవుడి ప్లానో ఏమోగాని మన సీనియర్ల ద్వారా ఇవాంజలిస్టిక్ క్యాంపుకు, తర్వాత డి.టి క్యాంపుకు మన సీనియర్ల అటెండయ్యాం. దేవుని ప్రణాళికలో నీవు, నేను ఇద్దరము ఉన్నామని మనకు తెలుసు. ఎన్నో బైబిల్ స్టడీస్‌కి అటెండయ్యాం, ఎన్నో బైబిలు స్టడీస్ తీసుకున్నాం, కంబైన్డ్ గ్యాదరింగ్స్, కమిటీ మీటింగ్స్‌కు వెళ్ళాం. ఇలా క్యాంపులూ, కాన్ఫరెన్స్‌లే కాదు ఎన్నో చర్చ్ యూత్ మీటింగ్స్‌కి అటెండయ్యాం. యాక్టివ్ మెంబర్స్‌గా పేరు తెచ్చుకొన్నాం. దేవుని కోసం సాక్షులంగా ఉండి, మన కళాశాలలను ప్రభావితం చేయాల్సింది పోయి, నీ దృష్టి ఎటు మళ్ళిందో ఒక సారి ఆలోచించు. నీవు అనుసరించేది తప్పు అని నీకు అన్పిస్తూ వున్నా ఎందుకు మార్చుకోలేక పోతున్నావ్ అన్నాను.

వాడి కళ్ళలోకి సూటిగా చూస్తూ నావైపు చూడలేక తలదించుకున్నాడు. మీరు లోకానికి వెలుగుగా, ఉప్పుగా ఉండమన్నాడు దేవుడు. వెలుగు ఫలము సమస్త విధములైన మంచితనం, నీతి, సత్యమను వాటిలో కనబడుతున్నదని మనం బైబిల్ స్టడీలో నేర్చుకోలేదా? దేవునికి ప్రీతికరమైనదేదో దానిని పరిక్షించుకోమని వాక్యం చెపుతూవుంది. మనం నేర్చుకొన్న ఈ కొత్త ట్రెండ్ విధానం దేవునికి ప్రీతికరమంటావా? అంటూ ఇంక ఏమి మాట్లాడు కుండా వాడితో రూం వైపు నడిచా.

******

నా నిశ్శబ్దాన్ని తట్టుకోలేక వాడు అరె విజయ్! ఇంకేమయినా చెప్పురా. నువ్వు మౌనంగా ఉండకు, నేను తట్టుకోలేను అన్నాడు. "సత్యమందు ప్రతిష్ట చేయాలి అని మన పట్ల దేవుని కోరిక. ఆయన ఈ లోకసంబంధి కాడు. మనము కూడా ఈ లోక సంబంధులము కాము. మన పౌరస్థితి పరలోకంలో ఉంది. ఏది సత్యమైనవో, మాన్యమైనవో, ఖ్యాతి గలవో వాటిలో మనసుంచుదాం. అసత్యానికి దూరంగా, సత్యానికి మరికాస్త దగ్గరగా ఏమంటావ్ సురేశ్ అన్నాను.

అరే బై! ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏది రమ్యమైనవో, ఏవి ఖ్యాతి గలవో వాటి మీద ధ్యానముంచుదాం (ఫిలిప్పీ 4:8). నేర్చుకొని చూడకుండా చెప్పరా బై ముందు అన్నాడు సురేశ్. వాడి మాటలకు, వాడి అభినయానికి ఎక్కడ లేని నవ్వు వచ్చింది నాకు. గట్టిగా, మనసారా నవ్వుతుంటే, నాతో పాటు వాడు వంతు కలిపాడు. ఒకరి భుజాల పై మరొకరం చేతుల వేసుకొని రూం వైపు నడిచాం ఆనందంగా.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్



# బి ట్రూ టు యువర్ స్టోరీ

1983వ సంవత్సరం అక్టోబర్ నెల మూడవ తేది నా జీవితంలో ఎన్నటికి మరచిపోలేని రోజు. ఎన్నో సంవత్సరాల నా నిరీక్షణకు ఫలితం దొరుకుతుందేమో అనే ఆశ కలిగిన రోజు.

ప్రకాశం జిల్లా ఒంగోలుకు సమీపంగా ఉండే ఏడుగుండ్లపాడు అనే చిన్న గ్రామములో మా తల్లిదండ్రులు అన్నపూర్ణమ్మ వెంకారెడ్డి గార్లకు నేను రెండవ కుమార్తెను. వాళ్లు గొప్ప విద్యావంతులు కాకపోయినా, ప్రేమించే స్వభావము గల నెమ్మదస్తులు. నేను చదువులలో ఎప్పుడూ ఫస్ట్ ఉండేదానిని. కానీ చిన్నతనము నుండి నాకు కులం, మతం అనే పట్టింపులు, మూఢనమ్మకాలు చాలా ఎక్కువగా ఉండేవి. క్రీస్తు పట్ల, క్రైస్తవుల పట్ల చాలా వ్యతిరేకత ఉండేది.

నేను తొమ్మిదవ తరగతి చదువుతున్నప్పటినుండి జీవితం గురించిన అనేకమైన ప్రశ్నలు, సందేహాలు నన్ను కలవరపెట్టడం మొదలుపెట్టాయి. అసలు జీవితానికి అర్థం ఏమిటి? మరణం తప్పదు అని తెలిసినప్పుడు ఇన్ని కష్టాలు ఎదుర్కొంటూ జీవించడం అవసరమా అనే ఆలోచనలు ఎప్పుడూ నా మనసులో మెదలుతుండేవి. ఎలాంటి సమస్యలు లేకపోయినా నా మనస్సులో శాంతి, సమాధానము, సంతోషము ఉండేవి కాదు. ఎంతో కృంగుదలకు లోనై రెండుసార్లు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాను, కానీ ప్రభువు యొక్క సంకల్పము నా పట్ల వేరుగా ఉన్నందువలన నా ప్రయత్నాలు ఫలించలేదు. ఎన్నోసార్లు నన్ను నేను గాయపరచుకొనే దానిని.

ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో ఆధ్యాత్మిక విషయాల పట్ల నాకు ఆసక్తి మొదలైంది. అప్పటినుండి ఇంటిలో మాత్రమే కాకుండా దేవాలయాలకు కూడా వెళ్లి చాలా భక్తిగా పూజలు చేసే దానిని. హిందూ మత ఆధ్యాత్మిక గ్రంథాలు, పుస్తకాలు చదువుతూ దేవుళ్లను గురించిన జ్ఞానాన్ని అవగాహనను పొందగలిగాను. కాని ఆ జ్ఞానము, అవగాహన నాలోని అశాంతిని, దు:ఖాన్ని, నిరాశను ఎక్కువ చేశాయి కానీ తగ్గించ లేక పోయాయి.

నేను డిగ్రీ రెండవ సంవత్సరములో ఉన్నప్పుడు జరిగిన ఒక సంఘటన నా ఆత్మీయ జీవితాన్ని, భక్తిని తలక్రిందులు చేసింది. నా సోదరికి చాలా సంవత్సరాల తరువాత పుట్టిన బాబు కొంత అనారోగ్యంతో ఉన్నప్పుడు నేను రాత్రి అంతా వేదనతో, భక్తితో పూజలు చేస్తూ ఆ బాబును బ్రతికించమని దు:ఖంతో దేవుని అర్థించాను. కానీ కొన్ని గంటల తర్వాత ఆ బాబు చనిపోయాడు. ఆ సంఘటన దేవుడు లేడు అనే నమ్మకం నాలో బలపడి ఒక నాస్తికురాలిగా నన్ను మార్చి వేసింది.

అటువంటి పరిస్థితులలో పి.జి. మొదటి

సంవత్సరంలో ఉన్నప్పుడు నాకు ఇష్టం లేకపోయినా ఒక క్రైస్తవురాలితో కలిసి రూమ్‌లో ఉండ వలసి వచ్చింది. నా రూమ్ మేట్ ఇచ్చిన బైబిల్‌ను అయిష్టంగా చదువుతున్న (నిజానికి చదవడం కాదు పేజీలు తిప్పడం) సమయంలో యోహాను 8:46 లో – నా యందు పాపమున్నదని మీలో ఎవడు స్థాపించును? అని ప్రభువైన యేసు అడిగిన ప్రశ్న దగ్గర ఆగిపోయాను. అప్పుడు ఒకవేళ దేవుడు నిజంగా ఉంటే ఆయన యేసు మాత్రమే అనే తలంపు నా హృదయములో కలిగింది. అది నా జీవితంలో మరచిపోలేని రోజు.

అప్పటినుండి బైబిల్ చదవడం ద్వారా యేసుక్రీస్తును గురించి ఎక్కువగా తెలుసుకోవడం మొదలైంది, కానీ యేసుని రక్షకునిగా అంగీకరించి బహిరంగంగా యేసు పట్ల నా ప్రేమను చూపే విశ్వాసం ఇంకా నాలో లేదు.

ఆ సమయంలో నా సోదరి ప్రసవ సమయంలో గర్భములోనే శిశువు మరణించింది అని డాక్టర్లు ఆపరేషన్‌కు ఏర్పాట్లు మొదలుపెట్టారు. ఒకవేళ ఆ బిడ్డ క్షేమంగా ఉంటే నా జీవితాంతం యేసును వెంబడిస్తాను అని హాస్పిటల్‌లో మౌనంగా ప్రార్థన చేశాను. ఆయన సన్నిధిలో నా పాపాలను ఒప్పుకొని పశ్చాత్తాపంతో ప్రార్థించి నా జీవితాన్ని ఆ దినమే ప్రభువైన యేసుకు సమర్పించాను. ఆ రోజు నుండి నాలోని అశాంతి, దు:ఖం, నిరాశ తొలగిపోయాయి. ఆయన అద్భుతమైన కృపను బట్టి చక్కటి ఆరోగ్యమైన పాపను దేవుడు నా సోదరికి ఇచ్చాడు. ఆనాటి నిర్ణయం నా జీవితములో అతి శ్రేష్ఠమైనది అని నిస్సందేహంగా చెప్పగలను.

నా తొల్లిటి ఆత్మీయ జీవితంలో యుఇయస్‌ఐ పరిచర్య ద్వారా నేనెంతో ఆత్మీయంగా బలపడడానికి, సహవాసములో ఎదగడానికి ప్రభువు సహాయం చేసాడు. ప్రభువు తన నమ్మకత్వాన్ని బట్టి నన్ను ఒక చక్కటి క్రైస్తవ కుటుంబముగా కట్టబడమే కాకుండా, కుటుంబంగా కలసి ఇయు పరిచర్యలో కొనసాగడానికి ప్రభువు చూపుతున్న కృపకు ఎంతో రుణస్థురాలను.

******

ఒకసారి నా జీవితాన్ని పరిశీలిస్తే, జీవితానికి సంబంధించి అనేకమైన ప్రశ్నలు, సందేహాలు నన్ను కలవరపెట్టాయి. మరణం తప్పదు అని తెలిసినప్పుడు ఇన్ని కష్టాలు ఎదుర్కొంటూ జీవించడం అవసరమా అనే ఆలోచనలు ఎప్పుడూ నా మనసులో మెదలుతుండేవి. ఎలాంటి సమస్యలు లేకపోయినా నా మనస్సులో శాంతి, సమాధానము, సంతోషము ఉండేవి కాదు. ఎంతో కృంగుదలకులోనై రెండుసార్లు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించాను.

ఇలా ప్రతి ఒక్కరి జీవితంలో యేసు క్రీస్తును ఎరుగక ముందు, జీవితం శూన్యమైనదిగా, అర్థరహితంగా కనిపిస్తుంది. శూన్యతను పూరించడానికి చెయ్యని ప్రయత్నాలు ఉండవు. అయితే, క్రీస్తునొద్దకు వచ్చినప్పటి నుండి జీవితం రూపాంతరం చెందుతుంది. మనలో శాంతి, సంతోషం నిండి ఉంటుంది. కాబట్టి, జీవితంలో వచ్చే అనేక సవాళ్లు, అడ్డంకులను ఎదుర్కొనడానికి భక్తి జీవితంలో పడిపోకుండా స్థిరంగా ఉండాలి.

ఎన్ని ఉన్నా, అన్నీ ఉన్నా యేసు లేని జీవితం విలువలేనిది, గమ్యం లేనిదని మనం తెలుసుకొని చీకటి నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి నడిపించిన ప్రభువైన యేసుకు మహిమకరంగా, నమ్మకంగా అంతము వరకు జీవించాలి.

ప్రతి ఒక్కరికి వారి జీవితానికి సంబంధించి ఒక్కో కథ ఉంటుంది. ఆయనను అంగీకరించిన తరువాత జీవితం పట్ల మన వైఖరి, అనుభవం వేరుగా ఉంటుంది. అంతేకాకుండా, జీవితానికి అర్థాన్ని కనుగొంటాం గనుక ఆయన ప్రేమ, దయను ప్రతిబింబించే విధంగా మన జీవితాలను కొనసాగించాలి. అప్పుడు మాత్రమే, దేవుడు మనలను పాపం, మరణం నుండి ఎలా రక్షించాడు, మన జీవితాలను ఎలా మార్చాడు, మారుస్తున్నాడనడానికి మన జీవితమే ప్రత్యక్ష కథనం.

**– విజయలక్ష్మి దివాకర్ రెడ్డి**
సీనియర్ గ్రాడ్యుయేట్, బోయన్‌పల్లి జోన్

# యుఇయస్ఐ-టియస్ ప్రెసిడెంట్ కలం నుండి...



ప్రభువునందు ప్రియమైన గ్రాడ్యుయేట్స్, స్టూడెంట్స్ మరియు స్టాఫ్‌కు మన ప్రభువైన యేసుక్రీస్తు సార్వభౌమాధికార నామంలో వందనములు.

దేవుని మహా కృపను బట్టి గ్రాడ్యుయేట్ మరియు స్టేట్ కౌన్సిల్స్ మే 2023, 13-14 తేదీలలో ఆయన అధీనంలో మంచిగా జరిగినవని తెలియచేయుటకు సంతోషిస్తున్నాను. రాబోయే 2023-2025 సం॥రాలకు థ్రస్ట్ ఏరియా, ఫోకస్ ఏరియాస్ మరియు ఫోకస్ జిల్లాలను ఏర్పాటు చేసుకోవటం జరిగింది. దేవుని యొక్క కృప, శక్తి, సహాయం ద్వారానే మనము పరిచర్య చేయగలమనే విషయాన్ని గమనిద్దాం. ఆయన పనిని ఆయన పద్ధతిలో, ఆయన చిత్తంలో చేయుటకు మాత్రమే సిద్ధపడుదాం. దేవుని పనిని అశ్రద్ధగా చేయువాడు శాపగ్రస్తుడు అనే విషయాన్ని కూడా జ్ఞాపకం చేసుకుంటూ పరిచర్యలో పాల్గొందాం.

'నీ ఇంటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షిస్తూ ఉన్నది' అనే యేసు క్రీస్తు మాటలు (యోహా 2:17), 'ఫిలిప్పు వలె ఆత్మతో నడిపింపబడుతూ' ఉండే లక్షణం (అపొ.కార్య 8:26), 'ఇవియును గాక సంఘములన్నిటిని గూర్చిన చింతయు కలదు' అనే పౌలు ఆశ (2 కొరింథీ 11:2), 'నేను ప్రభువైన యేసు వలన పొందిన పరిచర్యను, తుద ముట్టింపవలెనని నా ప్రా-ణమును నాకెంతమాత్రమును ప్రియమైనదిగా ఎంచుకొనుటలేదు' (అపొ. కార్య 20:24) అనే పౌలు ఆకాంక్ష మనది కూడా కావాలి. పై వచనాలు మన ధ్యాసయై, మనందరి ఊపిరియై ఆయన పనిని చేసే వ్యక్తులముగా దర్శనముతో పని చేయాలనేది దేవుని బలీయమైన కోరిక.

## 1. 2023-2025కు గాను మన థ్రస్ట్ ఏరియా



**క్రీస్తును పోలిన శిష్యత్వం** (Christ like Discipleship); **క్రీస్తు కేంద్రీకృత సంబంధాలు** (Christ Centered Relationships)

**క్రీస్తును పోలిన శిష్యత్వం:** మన ప్రభువైన క్రీస్తు పన్నెండుగురిని ఏర్పరచుకొని వారితో సమయాన్ని గడుపుతూ, వ్యక్తిగత శ్రద్ధతో వారి సందేహాలను తీరుస్తూ, వారికి అవసరమైన వాటిని బోధిస్తూ వారిని నిజ శిష్యులుగా తయారుచేసి వారి ద్వారా గొప్ప పరిచర్యను చూడగలిగాడు. యుఇయస్ఐ-టియస్ గ్రాడ్యుయేట్స్, సీనియర్ విద్యార్థులు మరియు స్టాఫ్‌గా యేసయ్య వలె మనము నిజ శిష్యులను తయారు చేయవలసిన అత్యావశ్యకత మనపై ఉన్నది లేకపోతే రాబోయే తరాలను చూడటం కష్టమేమోననిపిస్తున్నది. అందుకే మన థ్రస్ట్ ఏరియాలో మొదటిదిగా మనం నిజ శిష్యులముగా ఎదుగుతూ, క్రీస్తు వలె అనేక విద్యార్థులను నిజ శిష్యులుగా తయారు చేయుటనే గురిగా కలిగి పరిచర్యను చేద్దాం.

**క్రీస్తు కేంద్రీకృత సంబంధాలు:** ఆది సంఘస్థులు ఏక మనస్సుతో, పరిశుద్ధాత్మతో నింపబడినవారై ఏక ఆత్మతో, ఐక్యతతో క్రీస్తు కేంద్రీకృత సంబంధాలను కలిగి దేవుని గొప్ప కార్యాలను చేయుట మనము అపొస్తలుల కార్యాలలో చూడగలము. అదే మాదిరి, మనమును క్రీస్తు కేంద్రీకృత సంబంధాలను కలిగి మూర్ఖులగు ఈ తరము వారికి మనము ఆయన ప్రేమను పంచవలసిన బాధ్యతను దేవుడు మనకిచ్చాడని గుర్తెరిగి ఆయనకొరకై బ్రతుకుదాం.

## 2. 2023-2025కు గాను మన ఫోకస్ ఏరియాస్



1. వ్యక్తిగత సువార్త పై ప్రత్యేక దృష్టితో సంప్రదాయ పద్ధతులను ఉపయోగించి విద్యార్థులందరినీ సువార్తతో చేరటం (To reach all the students with the gospel using conventional methods with a special focus on PERSONAL EVANGELISM)

2. యేసుక్రీస్తు అవలంబించిన పద్ధతుల్లో విద్యార్థులను శిష్యులుగా తీర్చిదిద్దడం (To nurture students as DISCIPLES in the methods employed by Jesus Christ)

3. క్రీస్తు కేంద్రీకృత సంబంధాలను పెంపొందించుకోవడం (To cultivate Christ cantered RELATIONSHIPS)

4. విద్యార్థులలో బైబిలు అధ్యయన నైపుణ్యాలను పదును పెట్టడం మరియు వ్యక్తిగత బైబిల్ స్టడీని క్రమం తప్పకుండా మరియు క్రమపద్ధతిగా చేయడంలో ఆసక్తిని పెంపొందించడం (To sharpen the Bible study skills among the students and generate interest in doing PERSONAL BIBLE STUDY regularly and systematically)

